వైభవోపేతంగా రథోత్సవం

జనంతో కిక్కిరిసిన దేవునికడప

ప్రజాశక్తి - కడప అర్బన్

తిరుమల తొలిగడప దేవునికడపలో లోక బాంధవుడు దివాకరుని జన్మదిన శుభ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేతుడైన అఖిలాండ నాయకుడు కడప రాయుడు కొలువు దీరిన రథాన్ని భక్తులు పోటీపడి ఊరేగించారు. రథోత్సవం కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. దేవుని కడప బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనిఆవరం కిక్కిరిసిన జనసంద్రం నడుమన శ్రీవారి రథోత్సవం రంగరంగ వైభోగంగా సాగింది. టిటిడి ఆధ్వర్యంలో భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి రథోత్సవం పోటెత్తిన భక్తజనులు నయనానందకరంగా దేవుని కడపలో ప్రారంభమైంది. తొలుత టెంకాయ కొట్టి రథోత్సవాన్ని ముందుకు సాగించారు. తేరుపై గంభీరముద్ర సుందర స్వరూపులైన ఉత్సవమూర్తులను ప్రజలు తనివితీరా తిలకించి పులకించిపోయారు. రథం ముందుకు సాగుతుండగా భక్తులు గుమ్మడి కాయలు రథచక్రాల కింద ఉంచి మొక్కులు తీర్చుకున్నారు. దేవునికడపలో ఘనంగా రథ ఊరేగింపు అనంతరం శ్రీవారి తేరు తిరిగి తన నిజస్థానంలో నిలిచింది. రథోత్సవం తిరుచానూరు నుంచి విచ్చేసిన వేదపండితులు చిలుకపాటి తిరుమలా చార్యుల బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా టిటిడి భారీ ఏర్పాట్లు చేశారు. డిఎస్పి ఆధ్వర్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.

దేశ సంపద డబుల్ ఇంజన్‌తో లూటీ

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

దేశ సంపదను అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ డబుల్ ఇంజన్‌తో లూటీ చేస్తున్నారని, వ్యవసాయ కార్మికులు, రైతులు కార్మికుల ఐక్య ప్రతిఘటన లాంటి ట్రిబులింజన్‌తో ఎదుర్కొందామని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ఉమ్మడి సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జయరామయ్య, రైతు సంఘం అధ్యక్షులు ఎస్.రామచంద్ర అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్య దర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రెండో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల అభివృద్ధే దేశ అభివృద్ధిగా పనిచేస్తోందని విమర్శించారు. దేశ ప్రగతిలో చెమ టోడ్చుతున్న వ్యవసాయ కూలీలు, రైతులు కార్మికుల సంక్షేమం కోసం ఉన్న హక్కులను చట్టాలను నిర్వీర్యం చేయడంతో పాటు కార్పొరేట్లకు ప్రభుత్వ రంగంలో ఎల్ఐసి, బ్యాంకింగ్, రైల్వే, నేవీ, బిఎస్ఎన్ఎల్ పరిశ్రమలను ప్రయివేట్ పరం చేసి రూ.లక్షల కోట్ల రాయితీలిచ్చి మళ్లీ రుణమాఫీ చేయడం వలనే దేశంలో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, వలసలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ నల్లచట్టాలను రైతు ఉద్యమం తిప్పి కొట్టడం చారిత్రాత్మక విజయమని తెలిపారు. మహారాష్ట్రలో విద్యుత్ ప్రయి వేటీకరణను కార్మికుల తీవ్ర ప్రతిఘటన కారణంగా ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జిఒ నంబర్ 1 రద్దు చేయాలని ప్రజా నీకం ఒత్తిడికి ప్రభుత్వం ఉపసంహరించుకోందని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్ట డంతో అటు నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు పాటు వ్యవసాయ సంక్షోభం ముదిరి ఆహార భద్రత ఏర్పడుతుందన్నారు. మతోన్మాద విధానాలు దేశ ప్రగతికి ఆటంకమని మతసామరస్యంతో మెలగాలని కోరారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల సరకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజానీకం నడ్డి విరుస్తున్నారని మహిళల మీద నిత్యం దాడులు మానబంగాల నివారణకు కృషి చేయ లేని దశలో ప్రభుత్వాలుండడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు పనిగం టలు పెంచడం సంఘం పెట్టుకునే స్వేచ్ఛ లేకుండా చేయడమే ధ్యేయం గా పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పడానికి ఏప్రిల్ 5న ఢీల్లీలో కార్మిక కర్షక సంఘర్ష్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, కె.నాగబసిరెడ్డి, పి.మణి, బి.రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు జి.రెడ్డెప్ప, సి.రవికుమార్, ఎస్.మెహరున్నీసా, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఫయాజ్ ఎం.లక్ష్మి దేవి, పి.నాగరాజమ్మ, దాసరి జయచంద్ర, కె.వెంకటరమణ, సుకుమారి, సుజాత, పరంజ్యోతి, కెవిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ డిసి.వెంకటయ్య, రైతు సంఘం నాయకులు వి.రమణారెడ్డి. ఎన్.వెంకటరమణారెడ్డి, ఎ.చెంగయ్య, హరి, ఆర్.రెడ్డెయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివయ్య, హరిప్రసాద్, పెంచల్‌రెడ్డి, పి.వెంకటేష్, దిలీప్ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీహరి

భూమి కోసం సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

- పెట్రోల్‌తో నిప్పంటించుకుంటామని బెదిరింపు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఆక్రమించుకున్న భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించగా భూమి జోలికొస్తే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంటామని సర్పంచ్, అతని కుటుంబ సభ్యులు బెదిరించారు. మండల పరిధిలోని వరదయ్యగారిపల్లె సర్పంచ్ శ్రీహరి తిప్పాయపల్లె పొలం సర్వేనెంబర్ 619 పట్టా స్థలంతో పాటు ప్రభుత్వం దళితులకు ప్రతిపాదించిన కొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. శనివారం రెవెన్యూ అధికారులు రంగప్రవేశం చేసి ఆక్రమించుకున్న భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. ఆ భూమిలో అరటి తోటను సాగు చేసుకుంటున్నామని, పంట తొలగిస్తే తీవ్రంగా అప్పులపాలై కుటుంబం రోడ్డున పడుతుందని సర్పంచ్ కుటుంబం రెవెన్యూ అధికారుల కాళ్లు పట్టుకొని ప్రాధేయపడేందుకు యత్నించారు. వందల ఎకరాలను ఆక్రమించుకున్న బడా భూ బకాసురులను వదిలి తనపై రెవెన్యూ అధికారులు జులుం ప్రదర్శించడం దారుణమని ఆవేదన చెందారు. తాను సర్పంచ్ కావడం చేత రాజకీయంగా గిట్టని వారు తనపై తప్పుడు ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. అన్ని ఆక్రమణలను తొలగించిన తర్వాత తనపై చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రాధేయపడ్డారు. పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంటామని అధికారుల వద్ద హల్ చల్ చేశారు. విషయం తారస్థాయికి చేరడంతో రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చి దర్యాప్తు చేశారు. ఈ ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు యత్నిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. భూముల ఆక్రమణ పేరుతో సర్పంచ్ శ్రీహరి కుటుంబాన్ని వేధించడం తగదని సర్పంచుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి జంబు సూర్యనారాయణ పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీసుల తీరు వల్ల అవమానభారంతో సర్పంచ్ కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘానికి తెలిపి సంబంధించిన వారిపై చర్యలు చేపట్టేందుకు కోరుతామని తెలియజేశారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో మెరిసిన విద్యార్థులు

రాయచోటి: స్థానిక సాయి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శన శనివారంతో ముగిసింది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో 150 పాఠశాలల విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టులు పలువురిని అబ్బురపరిచాయి. విద్యార్థులు ముఖ్యంగా పర్యావరణ అనుకూల అంశాలు, ఆరోగ్యం పరిశుభ్రత, సాఫ్ట్‌వేర్, యాప్స్, పర్యావరణం, వాతావరణ మార్పులు, గణిత మోడలింగ్ వంటి ఐదు అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు. భావితర శాస్త్రవేత్తలుగా నమూనాలను తయారు చేసి ఆలోచింపజేశారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ : జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను శనివారం రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణా సంస్థ (ఎఎస్ఇఇఆర్‌టి) డైరెక్టర్ బండ్లపల్లి ప్రతాపరెడ్డి పరిశీలించారు. విద్యార్థుల నుంచి వారి ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో సృజనాత్మకను వెలికి తీసేందుకు, సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ తోడ్పడుతుందని చెప్పారు. రాష్ట్రంలో మొట్టమొదటగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించిన ఘనత అన్నమయ్య జిల్లాదేనని సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డిని అభినందించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజేతలు వీరే..: జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఐదు థీమ్‌లలో ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. వాటిలో పర్యావరణ అనుకూల అంశాలు అనే థీమ్‌ను రూపొందించిన సాంబశివ అనే విద్యార్థి మొదటి స్థానంలో నిలిచాడు. గురుచరణ్ ద్వితీయస్థానం, 'ఆరోగ్య పరిశుభ్ర'లో హేమంత్‌కుమార్‌రెడ్డి మొదటి, వెంకటసాయితేజ ద్వితీయ, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్‌లో ఉచిత మొదటి, రుషిత ద్వితీయ, గణిత మోడలింగ్‌లో పవన్ మొదటి, భరత్ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఎంపికైన పది ప్రాజెక్టుల విద్యార్థులకు డిఇఒ ఎద్దుల రాఘవరెడ్డి మెమొంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫిబ్రవరి 27న నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో పది ప్రాజెక్టులు ప్రదర్శిస్తారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, డిసిఈబి సెక్రటరీ నాగముని రెడ్డి, పిఆర్ టియు రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ శ్రీనివాసరాజు, ఎంఇఒలు రమాదేవి, గిరివర్దయ, వెంకటేష్ నాయక్, అప్కాస్ట్ కన్వీనర్ రవీంద్రారెడ్డి, అకాడమిక్ కో-ఆరినేటర్ చంద్రశేఖర్, జెవివి జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, వైఎస్‌టిఎఫ్ నాయకులు రెడ్డప్పరెడ్డి, పిఎస్‌టియు నాయకులు పురుషోత్తంరెడ్డి, చిన్నరెడ్డన్న పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పత్రాలు నిర్ణీత కాలంలో జారీ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి -రాయచోటి

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు నిర్ణీత కాలంలో జారీ చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సచి వాలయ సిబ్బందికి ఆదేశించారు. శనివారం మధ్యా హ్నం మండలంలోని చెన్నముక్కపల్లి-2 గ్రామ సచివా లయాన్ని కలెక్టర్ గిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రగతి నివేదికలను, హాజరు పట్టీలను కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజల నుంచి సర్వీస్ రిక్వెస్టులు పెరిగేలా చూడాలని, అన్ని రకాల సేవలు సులభతర రీతిలో అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశిం చారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి ఇక్కడ అందే సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు నిర్ణీత కాలంలో జారీ చేయాలని చెప్పారు. అయిష్మన్ భారత్ పెండింగ్ లేకుండా చూడలన్నారు. సచివా లయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజలు సంతృప్తి చెందే లా మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాల యానికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడూ పరిష్క రించేలా సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని, ప్రజల నుంచి అందిన అర్జీలు నిర్ణీత గడువు లోగా పరిష్కరించి బియాండ్ ఎస్-ఎల్ఎలోకి వెళ్లకుం డా చూడాలన్నారు. సచివాలయ పరిధిలో రోజూ ఎన్ని అర్జీలు వస్తున్నాయి, వచ్చిన అర్జీల్లో ఎన్ని పరిష్కరిం చారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటి స్తూ పౌర సేవలను విస్తతంగా అమలు చేసి ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. తనిఖీలో రాయచోటి తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రతాప్‌రెడ్డి అధికారా.. వైసిపి ప్రతినిధా? : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆర్‌జెడి ప్రతాపరెడ్డి విద్యాశాఖ అధికారా, లేక వైసీపీ ప్రతినిధా అని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు సూటిగా ప్రశ్నించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం రాయచోటిలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల సమీక్షా సమావేశం పేరుతో ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారని పేర్కొన్నారు. నిజంగా ఆయన సమీక్ష చేయదలుచుకుంటే మీడియా సమక్షంలో సమీక్ష చేయాలే తప్ప, రహస్యంగా చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో భాగంగా ఎంఇఒలను, హెచ్‌ఎంలపై ఒత్తిడి తీసుకొని వచ్చి ఉపాధ్యాయుల ఓట్లను కొల్లగొట్టడం కోసం కృషి చేయడమే అన్నారు. టీచర్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని హెచ్చరికలు జారీ చేస్తూనే, అత్యున్నత అధికారైన ఆర్‌జెడి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడం నేరం కాదా అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఎన్నో పోరాటాల ఫలితంగా సౌకర్యాలు పొందిన విషయం ఆర్ డి విస్మరించి వైసిపి ఘనతగా కీర్తించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ మీద భక్తి ఉంటే ప్రభుత్వ పదవికి రాజీనామా చేసి ఆ పార్టీలో చేరాలే తప్ప అధికార దుర్వినియోగదానికి పాల్పడటం చట్టారీత్యా నేరం అన్నారు. ఆర్‌జెడి వైఖరికి నిరసనగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. బాహాటంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రతాప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, చంద్రశేఖర్, పందికాళ్ల మణి, నాయకులు జయరామయ్య పాల్గొన్నారు.

కేసుల విచారణ త్వరగా పూర్తిచేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జిల్లాలో నమోదవుతున్న కేసుల విచారణ త్వరగా పూర్తిచేయాలని అన్నమయ్య ఎస్పీ హర్ష వర్ధన్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, సబ్ డివిజన్ పరిధిలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న నాన్ బైలబుల్ వారెంట్స్ ను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. చీటింగ్ కేసులకు సంబంధించిన ప్రతి కేసునూ క్షుణ్ణంగా పరిశీలించి వేగవంతంగా దర్యాప్తు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. దర్యాప్తులో ఉన్న మర్డర్ కేసులు, రేప్ కేసులు, చీటింగ్ కేసులు, మిస్సింగ్ కేసులు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్, రోడ్డు ప్రమాదాలు, ఈ చలానా, డ్రంక్ అండ్ డ్రైవ్, స్పందన పిటిషన్ లపై ఆయన సమీక్షించారు. కేసుల దర్యాప్తు సమయంలో సాధారణంగా జరిగే పొరపాట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కేసులు దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో సంబంధిత కోర్టులో దాఖలు చేయాలన్నారు. ఆస్తుల కేసుల విషయంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి త్వరగా ఛేదించి బాధితులకు నష్టపోయిన సొమ్మును రికవరీ చేసి వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. విచారణ దశలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఎస్‌పి శ్రీధర్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

కుష్టు వ్యాధిపై అవగాహన

రాయచోటి: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం జిల్లా వ్యాపితంగా అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ శైలజ పేర్కొన్నారు. శనివారం అవగాహనకు సంబంధించిన బ్యానర్లు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్రే అను సూక్ష్మ క్రిమివల్ల సంక్రమిస్తుందని , ప్రారంభంలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమయ్యే అతి సామాన్యమైన వ్యాధి అని తెలిపారు. ఈ క్రిమి ప్రధానంగా చర్మం ,నరాల మీద ప్రభావితం చూపుతుందని, త్వరగా గుర్తించి చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యానికి దారితీస్తుందని తెలిపారు. జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాధిపై ప్రజలలో అవగాహన లేకపోవడం వల్ల వివక్షకు దారితీస్తుందని చెప్పారు. అపోహలను తొలగించడానికి ప్రతి ఏడాదీ స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తమ గ్రామ పంచాయతీ పరిధిలోని అనుబంధ రంగాల సహకారంతో సమన్వయంతో గ్రామసభలు నిర్వహిస్తారని కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తిస్తారని తెలిపారు. జిల్లా సర్వేలెన్సు అధికారి డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ 2030 సంవత్సరానికి కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించే దిశగా భారతదేశం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఐదేళ్ల నుంచి కుష నిరోధానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామసభలలో ముందుగా కుష్టు వ్యాధి గురించి కలెక్టర్, తరువాత సర్పంచ్ సందేశాన్ని చదివి విన్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి దేవ శిరోమణి, జిల్లా న్యూక్లియస్ టీం పారామెడికల్ ఆఫీసర్ సుబ్బరాయుడు, జిల్లా ఆరోగ్య విద్యాధికారి సత్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ అధికారి శంభు ప్రసాద్, సరళ పాల్గొన్నారు.

'కలం అమరవీరులను స్మరించుకోవాలి'

ప్రజాశక్తి-పీలేరు

పోలీసు, మిలటరీ తరహాలో సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తూ తమ అసువులు బాసిన కలం వీరులైన పాత్రికేయులను సైతం సమాజం సదా స్మరించుకోవాలని కడప యోగి వేమన విశ్వ విద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. 'భారత స్వాతంత్రోద్యమంలో తెలుగు పత్రికలు, జర్నలిజం పాత్ర' అనే అంశంపై పీలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సెమినార్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికులు, పోలీసులు దేశ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలు బలి చేస్తే.., సమాజంలో ఉంటూ సమాజంలోని రుగ్మతలు, కుంభకోణాలు, అసాంఘిక శక్తుల చర్యలను బహిర్గతం చేసి ప్రజలకు తెలియజేయాలన్న ఏకైక నిస్వార్థ సంకల్పంతో పనిచేస్తున్న అనేకమంది పాత్రికేయులు తమ కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. అంతర్జాతీయ నివేదికల ప్రకారం ప్రతి ఏడాదీ సుమారు 900 మంది పాత్రికేయులు ప్రాణాలు కోల్పోవడం, అదృశ్యమవడం జరుగుతోందన్న ఆవేదనను వ్యక్తం చేశారు. అసాంఘిక శక్తుల చేతుల్లో భౌతిక దాడులకు గురౌతున్నవారు, వేధుల్లో ఉండగా మానసిక వేధింపులకు గురవుతున్న వారు లెక్కకు మించి ఉన్నారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం వ్యక్తిగత శ్రేయస్సు వదిలి నిత్యం ఉరుకుల పరుగులు, పాలకుల వేధింపులు, అధికారుల ఈసడింపులు, తోటి వారి హేళనలకు గురవుతూ కూడా తమ లక్ష్యం నుంచి పక్కదారి పట్టకుండా నిబద్ధతతో పనిచేస్తున్న జర్నలిస్టులకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలన్నారు. అప్పుడే నిజమైన వార్తలు వెలుగులోకి వస్తాయన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటీషు పాలకుల దోపిడీలను ప్రజలకు తెలియజేసే అనేకమంది పాత్రికేయులను బ్రిటిష్ వారు ఇబ్బందులకు గురిచేసినప్పటికీ భారతీయ సమాజం వారిని అక్కున చేర్చుకుందని గుర్తు చేశారు. తెలుగు అధ్యాపకులు నీరజ మాట్లాడుతూ సతీహిత బోధ, హిందూ సుందరి, అనసూయ, సావిత్రి లాంటి స్త్రీల పేరుతో వచ్చిన తెలుగు పత్రికలు స్వాతంత్ర్య ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా భాగస్వాములు కావడానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం, ప్రాచ్య పరిశోధనా సంస్థ ఆచార్య బిసి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం నాటి స్ఫూర్తిని నేటి పత్రికలు అనుసరించాలని హితవు పలికారు. ప్రజాహితం కోసం పనిచేసే పత్రికలను అక్కున చేర్చుకోవడానికి నేటితరం పాఠకులు కూడా సిద్ధంగా ఉన్నారన్న అంశాన్ని పత్రికల యాజమాన్యాలు గుర్తించాలన్నారు. అనంతరం సదస్సు సమన్వయకర్త డాక్టర్ కరణం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సదస్సుకు హాజరైన వక్తలు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ వాసు, డాక్టర్ ఈశ్వర్ బాబు, డాక్టర్ యువశ్రీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, పరిశోధక విద్యార్థులు, వేద కళాశాలల అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యమబావుటా

ప్రజా'దృష్టి'

జిల్లా ఉద్యమబాట పట్టింది. 2014 రాష్ట్ర విభజన హక్కు చట్టంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనే హామీ దఖలుపడిన సంగతి తెలిసిందే. 2014 ఎన్నికల్లో అధికారంలో వచ్చిన టిడిపి సర్కారు ఐదేళ్లు చోద్యం చూసింది. అనంతరం ఎన్నికల ఏడాది జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్మపోరాటం పేరుతో ఆమరణ దీక్షల నాటకాన్ని రక్తికట్టించింది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే మూడేళ్లలోపు ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీతో వైసిపి అధికా రంలోకి వచ్చింది. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 23, 24వ తేదీల్లో ప్రయివేటు కంపెనీ సహకారంతో కలిసి ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని శంకుస్థాపనలు చేసింది. మూడున్నరేళ్లు అవుతున్నప్పటికీ వామపక్షాల ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లి శంకుస్థాపన రాతి దగ్గర నుంచి కలెక్టరేట్ వరకు వామపక్షాలు ఉద్యమం చేపట్టడంతో కదలిక వచ్చింది. చివరి ఏడాదిన్నర వ్యవధి ఉండగా వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ సొంత జిల్లాలో జిఎస్‌డబ్ల్యూ కాంట్రాక్టు సంస్థ పేరుతో డిసెంబర్ చివరి వారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పేర్కొనడం తెలిసిందే. చివరి వారం ముగుస్తు న్నప్పటికీ వాయిదాల మీద వాయిదాలు పడుతుండడంతో ప్రత్యేక హోదా సాధన సమితి, డివైఎఫ్ఐ, యువజన సంఘాల ఆధ్వర్యంలో చలసాని శ్రీనివాస్ సారథ్యంలో ప్రత్యేక హోదా సాధన సమరయాత్ర 2.0 పేరుతో ఉద్యమబాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంకల్పంపై సందేహాలు వ్యక్తమవుతుండడం తెలిసిందే. ఇందుకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల్ని వాయిదా వేస్తుండడమే నిదర్శనమని తెలుస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల ముంగిట అప్పటి టిడిపి సర్కారు సైతం ఆమరణ దీక్షలతో రక్తి కట్టించిన సంగతి తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాయిదాల వ్యవహారం గుర్తుకుతెస్తోంది. ప్రయివేటు ఉక్కు పరిశ్రమ బ్రహ్మణి పరిశ్రమ తరహా మారకుండా చిత్తశుద్ధితో పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. ఏదేమైనప్పటికీ జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక న్యాయం చేకూరు తుందని, తద్వారా జిల్లా సమగ్రా భివృద్ధి సాధ్యపడుతుందని చెప్పవచ్చు. ఇటువంటి ప్రయత్నానికి తిలోదకాలు ఇచ్చి ప్రయివేటు ద్వారా పరిశ్రమ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూనే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని, ఫలితంగా వందలాది అనుబంధ సంస్థలు రావడంతో జిల్లా నుంచి వెళ్తున్న వేలాది మంది నిరుద్యోగ వలసలు నివారించాలని కోరుతున్న వామపక్షాలు, యువజన సంఘాలు, అభ్యుదయ సంఘాల డిమాండ్ ఫలించాలని కోరుకుందాం.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మంచి నీటి బోరు ఏర్పాటు

నందలూరు : మండలపరిధిలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ, నారాయణరాజుపేట జగనన్న కాలనీలో నూతనబోరు, మోటారు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జంబుసూర్యనారాయణ తెలిపారు. శనివారం మంచి నీటి బోరును హౌసింగ్ డిఇ మురళితో కలిసి ప్రారంభించారు. జలజీవన్ మిషన్ నిధులతో బోరు, మోటర్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. గృహలు నిర్మించుకుంటున్న వారికి అనువుగా నీటి వసతులు కల్పించడం కోసం బోరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీలోని అన్నిప్రాంతాలకు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. జగనన్న కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేయించడానికి ఎమ్మెల్యే మేడామల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకుపోయామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్‌సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

31న చేపల చెరువులకు వేలం

నిమ్మనపల్లి : 2023–24 సంవత్సరం చేపల పలసాయానికై మదనపల్లి డివిజన్ ఉత్తర్వుల మేరకు ఈనెల 31న మంగళవారం వెంగంవారిపల్లి పంచాయతీలోని 18 చెరువులకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సి.లీలా మాధవి, పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వెంగంవారిపల్లి పంచాయతీలోని 18 చెరువులు పూర్తిగా నిండాయని అన్నారు. చేపల పలసాయం కోసం 31న వెంగంవారిపల్లి సచివాలయం వద్ద ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలంపాటలో ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఆసక్తికలిగిన వారు ముందుగా రూ.3వేలు డిపాజిట్ రుసుం చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

దారిలో ముళ్లపొదలు తొలగింపు

నిమ్మనపల్లి : మండలంలోని రాచవేటివారిపల్లి సర్పంచ్ సుబ్రమణ్యం పంచాయతీ పరిధిలో రోడ్డుభద్రత చర్యలను చేపట్టారు. మదనపల్లి-నిమ్మనపల్లి రోడ్డు మార్గంలోని దిగువ మాచిరెడ్డిగారిపల్లి సమీపంలోని చెరువుకట్ట ప్రమాదకరంగా ఉన్న మలుపులోని ముళ్లపొదలను గత రెండురోజులుగా జెసిబి సాయంతో తొలగింపజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా రాచవేటివారిపల్లి గ్రామపరిధిలో ప్రమాదకరంగా ఉన్న మలుపులవద్ద రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నోఏళ్లుగా ఇంటి నుంచి బయలుదేరే ప్రయాణికులు సంతోషంగా తిరిగి ఇంటికి చేరాలని ఆకాంక్షించారు. రోడ్డు భద్రత చర్యలను చేపట్టిన సర్పంచ్‌ను తహశీల్దార్ సి.ఆర్.మంజుల, ఎంపిడిఒ లీలామాధవి, ఎస్ఐ పాతిమా సర్పంచులు, సిబ్బంది అభినందించారు.

రామసముద్రం తహశీల్దార్‌గా దైవరాజన్

రామసముద్రం : రామసముద్రం మండల తాహశీల్దారుగా దైవరాజన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయవాడ సిసిఎల్‌లో పనిచేస్తూ బదిలీపై రామసముద్రం మండల తహశీల్దార్‌గా వచ్చారు. ఇక్కడ ఇన్‌ఛార్జ్ తహశీల్దారుగా పనిచేస్తున్న విశ్వేశ్వరనాథ్ ఇదే మండలంలో డిటీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు.

ఎఆర్ పోలీసులకు మొబలైజేషన్

రాయచోటి టౌన్ : ఎఆర్ పోలీసులకు అన్నమయ్య జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఆర్ విభాగం పోలీసు శాఖకు వెన్నెముక లాంటిదని అత్యవసర సమయంలో విశేష స్పందనను కనబరుస్తూ ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందని చెప్పారు. సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆదేశించారు.15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో అధికారులు మాబ్ కంట్రోల్, ఫైరింగ్, డ్రిల్, ప్రముఖుల బందోబస్తు తదితర అంశాలపై శిక్షణ ఇస్తారని చెప్పారు. సిబ్బంది విధులతోపాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బంది వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎఆర్ పోలీసులకు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఖాదర్‌ఖాన్

ప్రజాశక్తి-రాయచోటి

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన ఖాదర్ ఖాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తనను గెలిపించిన కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన మీద నమ్మకం ఉంచి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న వారి నమ్మకాన్ని వమ్ము చేయనని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. తనకి పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అల్లా ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎపిసిసి డెలిగేట్ ఎస్ఎండి గౌస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ , జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మంజునాథ, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వై.రవణమ్మ, పట్టణ అధ్యక్షులు హబీబ్ , మండల అధ్యక్షుడు నాగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నాగలత పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు చొరవ చూపి, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని మండల సమావేశంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ సబ్హాభవనంలో ఎంపిపి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖలవారిగా అధికారులతో సమీక్ష చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలల్లో పనులు చేసిన కూలీలకు బిల్లులు చెల్లించేలా చూడాలని ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరు రబీలో సాగు చేసిన పంటలను ఇక్రాప్ చేయించుకుంటేనే పంట నష్ట పరిహారం అందుతుందని వ్యవసాయ అధికారి నాయక్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు 2.50 ఎకరాలు వరకు వెసులుబాటు కల్పించి అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు పంపిణీ కార్యక్రమం చేపడుతుందని, మండలానికి ఇప్పటివరకు 376 మందికి అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు పంపిణీ చేయడానికి సిద్ధం చేశామని ఆర్ఐ సమ్మద్ ఖాన్ తెలియజేశారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో 8 నుండి 50 లోపు వయసున్న ప్రతి ఒక్కరూ బూస్టర్‌డోస్ తప్పక వేసుకోవాలని కోనంపేట పిహెచ్‌సి వైద్యాధికారి సిద్దయ్య అన్నారు. దూడల పరిరక్షణ పై పాడి రైతులు శ్రద్ధ చూపాలని, దూడల మరణాలను అరికట్టేందుకు నట్టల నివారణ మందులు తాపించాలని వెటర్నరీ వైద్యాధికారి మాధవ రెడ్డి తెలిపారు. జెజెఎం ద్వారా జగనన్న కాలనిలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం బోర్లు వేయడం జరుగుతోందని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ కిషోర్ తెలిపారు. జగనన్న కాలనీలలో పక్కా గృహాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సర్వీసులను ఇస్తుందని ట్రాన్స్కో ఎస్ఇ కృష్ణయ్య చెప్పారు. మామిడి ,జామ నాటుకోవడానికి ఆసక్తి ఉన్న రైతులు ఉద్యాన శాఖ కార్యాలయమును సంప్రదించాలని ఉధ్యాన శాఖ అధికారి నాగమణి తెలిపారు. జగనన్న తోడు కార్యక్రమం లబ్ధిదారులకు బ్యాంకుద్వారా రూ.10 వేలు రుణాలు పొందిన వారికి ప్రభుత్వమే వడ్డీని వారి ఖాతాలో జమ చేస్తుందని ఎపిఎం నిరంజన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట్రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, నాగలక్ష్మి , కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపిటిసి సభ్యులు కోదండశ్రీలత, రామసుబ్బమ్మ, మల్లమ్మ, లక్ష్మీనారాయణ, మోటుపల్లి రాధా, దస్తగిరి, సర్పంచ్‌లు రమణయ్య, వెంకట నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సిద్దకనాగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్ రెడ్డి

నీటి ఆవశ్యకతపై పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న జెజెఎం బృందం, అధికారులు

ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలపరిధిలోని బండ్లపై పంచాయతీ గ్రామసచివాలయం వద్ద జలజీవన్ మిషన్ కార్యక్రమంపై ఫోర్డ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఎంపిపి నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇఇ సురేష్, ఎంపిడిఒ లీలామాధవి, మండల వైసిపి ఇన్‌ఛార్జ్ ఆర్‌ఐ.రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రతి కుటుంబానికి శుద్ధమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పంచాయతీ స్థాయిలో నీరు, పారిశుధ్యంపై ఉన్న సమస్యలు, వాటి నిర్మూలనకు చేప ట్టాల్సిన చర్యలను చర్చించినట్లు తెలిపారు. నీటిలభ్యత, నీటిని కాలుష్య కార కాలపై కళాబృందాలు, చిత్రపటాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నట్లు తెలిపారు. గ్రామ పరిధిలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీటి కొళాయి ఉండేలా చర్యలు తీసుకొంటున్నామ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రక్షిత మంచినీటి పథకాన్ని సద్విని యోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరత్న, వైసిపి నాయకులు చంద్ర మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ హరినాథ్‌రెడ్డి, పీడీ శంకర్, ఐఎస్ఎ కో–ఆర్డి నేటర్ రఘునాథరెడ్డి, జెజెం టీంలీడర్ రాధారాణి, పంచాయతీ కార్యదర్శులు మారెప్ప, సరస్వతి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రమైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని సైన్స్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మలంగు షావలి తెలిపారు. రాయచోటిలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఈ నెల 27,28 తేదీలలో జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌లో భాగంగా కలకడ ఆదర్శ పాఠశాల యందు 9 వ తరగతి చదువుతున్న అబ్బూరి రుచిత ఎన్విరాన్మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ లో ప్లాస్టిక్ ఉపయోగించ కుండా అరటి బోదెలలాంటి వాటిని ఉపయోగించి పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ప్రాజెక్ట్ ప్రదర్శించి నందుకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి లభించింది. ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. గైడ్ షర్ఫుద్దిన్, సుమతి అధ్వర్యంలో ఎంపికైనందుకు ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిని అభినందించారు.**బి.కొత్తకోట :** జిల్లా స్థాయిలో నిర్వహించిన విజ్ఞానమేళ పోటీలలో గిరిజన వాసులకు పశువుల కాపరులకు వెదురు కర్రతో బహుళ ప్రయోజనాలనే అంశంలో రాష్ట్రస్థాయికి 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గురుచరణ్ ఎంపిక య్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి,ఎంఇఒ రెడ్డిశేఖర్‌లు గురుచరణ్ రాష్ట్రస్థాయి విజ్ఞానమేళా పోటీలకు ఎంపిక కావడం హర్షణీ మన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట జనసేన నాయకుడు అతికారి దినేష్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల కరాటేలో స్వర్ణపథకం సాధించిన వంశీకృష్ణ ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం క్రీడాకారుడికి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ మేమున్నాం, మేము ఆదుకుంటామన్న పార్టీ సిద్ధాంతాలమేరకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు.

విఆర్‌ఒలతో మాట్లాడుతున్న తహశీల్దార్ దైవాదీనం

అర్హులను గుర్తించండి

ప్రజాశక్తి-గాలివీడు

అసైన్మెంట్‌కు అర్హులను గుర్తించాలని తాహశీల్దార్ దైవా దీనం పేర్కొ న్నారు శనివారం తహశీల్దార్ కార్యాల యంలో విఆర్‌ఒలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 16 రెవెన్యూ గ్రామపరిధిలోని అర్హులైన పేద ప్రజలను, భూమిలేని వారిని గుర్తించి వారిని అసైన్మెంట్లో అర్హులైన వారిని గుర్తించి జాబితాని సిద్ధం చేయాలని సూచించారు. గ్రామపరిధిలో ప్రభుత్వ భూములు, డికెటి భూములు ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వేచేసి రికార్డులు భద్రపరచాలని తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు గంగాధర, శివయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలోని కోసువారిపల్లెలోని ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో 8రోజులుగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం స్వామి వారిని శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారిని తేరుపై ప్రత్యేక అలంకరణ చేశారు. తేరును పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ తేరు లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఈ రథోత్సవం భక్తులకు కనువిందు చేసింది. రాత్రి గజవాహనంపై అలంకరించి పలురకాల సాంస్కృతి కార్యక్రమాల నడుమ ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి ,ఎంపిటిసి సభ్యురాలు శ్యామలమ్మ, కోటిరెడ్డి, రఘునాథ్, హరీష్ ,శంకర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు. **కలకడ :** మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ గోపాలపురంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రథసప్తమి వేడుకలలో భాగంగా సాయిబాబా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకంలో అర్చనలు చేసినట్లు ఆలయ అర్చకులు నాగయ్యస్వామి తెలిపారు. రథసప్తమి పండుగను పురస్కరించుకుని రథం తయారుచేసి పూజలు చేసి సాయంత్రం పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బళ్లారిడ్రమ్స్, చెక్కభజనలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఒకటిన్నర సంవత్సరాల నుంచి మండల సర్వసభ్య సమావేశానికి తమను పిలవడం లేదని నిరసిస్తూ శనివారం సింగిల్ విండో ప్రెసిడెంట్లు ఎంపిడిఒ కార్యాల యం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎర్రంరెడ్డి, మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ పోలిరెడ్డి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ 2008లో జిఒ నెంబర్1583 ఏర్పాటు చేశారని, మండల అభివృద్ధి అధికారులు మాత్రం సింగిల్ విండో ప్రెసిడెంట్‌లకు సర్వసభ్య సమా వేశానికి హాజరు కావాలని ఆహ్వానం పంపక పోవడం ప్రోటోకాల్ తుంగ లో తొక్క డమే నని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిష యాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు.

పాస్‌పోర్ట్ పోయినది

బండ్ల రాజేష్, S/o రామచంద్రయ్య, 5/35–1 భువనగిరిపల్లి గ్రామం, ఊటుకూరు పంచాయతీ, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
మొబైల్ :9848642882
పాస్పోర్ట్ నెంబర్ : F8429617.
24–01–2023వ తేదీ మంగళవారం భువనగిరిపల్లి నుంచి పాత బస్టాండ్‌కు ఆటోలో వస్తుండగా పాస్ పోర్ట్ పోయినది.

తపాలా ఖాతాలపై అవగాహన కల్పిస్తున్న సూపరింటెండెంట్ జాఫర్ షరీఫ్

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

తపాలాసేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ షేక్‌జాఫర్‌షరీఫ్ కోరారు. శనివారం కేంద్ర ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో ఒకరోజులో కోటి అకౌంట్ల పథకంలో భాగంగా తిరుపతి తపాలశాఖ సీనియర్ సూపరింటెండెంట్ కలికిరికి వచ్చారు. ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు తపాలాశాఖ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 300 పైగా ఖాతాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం రూ.100తో ఒక అర్‌డి ఖాతాను ప్రారంభించ వచ్చని, కేంద్రప్రభుత్వం ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి ఖాతా గురించి వివరించారు. ఐపిపిబి అకౌంట్ ద్వారా డిజిటల్ సేవలు పొందవచ్చని వివరించారు. ఐపిపిబి ద్వారా కేవలం రూ.396తో ఏడాది ప్రీమియంతో పదిలక్షల బీమా కూడా పొందవచ్చు అని చెప్పారు. డోర్‌టుడోర్ కాంపైనింగ్‌లో భాగంగా కలికిరి సబ్ పోస్ట్ మాస్టర్ నిరంజన్‌కుమార్, మెయిల్ ఓవర్సీస్ సోమశేఖర్, దేవేంద్ర, మధు, వేంపల్లి ఖాదర్ బాషా, జగదీష్, ఇమ్రాన్ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

నందలూరు : లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ద్వారా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ రీజనల్ కో–ఆర్డి నేటర్ మన్నెం రామ మోహన్ కుమారుడు చరణ్ జన్మదినం సంద ర్భంగా శనివారం నాగి రెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌అండ్‌బి బంగ్లా కూడలిలో ఉదయం పేదలకు అల్పా హారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ చీఫ్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ జయభాస్కర్‌రావు, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణియాదవ్, ఐకెపిఎస్ నాయకులు పోతురాజు మస్తానయ్య, వాకర్స్‌క్లబ్ సెక్రటరీ మోడపోతుల రాము, గాడి సునీల్ రెడ్డి, చామంచి పెంచలయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ పోటీలు

నందలూరు : స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్‌విక్టరీస్కౌట్ గ్రూప్ సంస్థ 24 వార్షికోత్సవంలో భాగంగా శనివారం రైల్వే కమ్యూనిటీ హాల్లో అధ్యక్షుడు వేపగుంట శ్యామ్‌రాజ్ ఆధ్వర్యంలో జూనియర్స్, సీనియర్స్ విద్యార్థులకు సైన్స్‌ఫెయిర్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భూమన శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా కంభం జితేంద్ర, రౌఫ్ భాష , మోహన్, స్కౌట్ సభ్యులు భరత్ కుమార్, రవికుమార్, జస్వంత్, సాయి, అరుణ్ కుమార్, నరసింహ, దినేష్, రెడ్డి శేఖర్‌బాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలి

రాయచోటి టౌన్ : ప్రతి ఒక్కరూ సేవాభావంతో పాటు సమాజ సేవకు పాటుపడాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ అన్నారు. శనివారం రాయచోటి మాసాపేటకు చెందిన ఖదీర్‌కు రోడ్డు ప్రమాదం జరగడంతో కాలు తీసివేశారు. ఈ విషయాన్ని ఆయన దృష్టికి రాగా దాత సహకారంతో అతని కుటుంబ ఖర్చుల నిమిత్తం లయన్ నిర్మల్‌కుమార్ ఆర్థిక సాయంతో బాధితునికి రూ. 10 వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అందులో భాగంగా బాధితుడికి అందజేశామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బైక్ లో హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేశారు. దాతలు మరింత ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని తెలిపారు.అలాగే బాధితుడికి ప్రతి నెలా ఇంటికి సరిపడే సరుకులను కూడా అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర,నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్ ,రిపోర్టర్ శివ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

రాయచోటి : పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆది వారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్.మహమ్మద్ ఒక ప్రకటన పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నేతాజీ సర్కిల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిబిరం ఉంటుందన్నారు. శిబిరంలో బీపీ, షుగర్, బోన్ డెన్సిటీ పరీక్షలు చేయబడతాయన్నారు. న్యూరో, ఆర్థో సమస్యలు, దంత సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్సలు చేస్తారన్నారు.

క్రైం కార్నర్

ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

అనాథలైన ఇద్దరు పిల్లలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆత్మహత్యకు యత్నించిన మహిళ మదనపల్లిలో మృతి చెందింది. నిమ్మనపల్లి పోలీసుల కథనం మేరకు వివ రాలు. నిమ్మనపల్లి మండలం, సోమాను పల్లికి చెందిన నరసింహులు భార్య చిన్న పాపులమ్మ(40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగి స్తున్నారు. భర్త నరసింహులు మృతి చెందడంతో ఒంటరి జీవితంపై విరక్తి చెంది గురువారం విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గ్రామస్తులు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందటంతో వారిద్దరి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా కానిస్టేబుల్ దుర్మరణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో మహిళ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సిఆర్‌పిఎఫ్ మహిళ కానిస్టేబుల్ అరుణాదేవి (41) శనివారం వేకువజామున తన కుమార్తెను అత్తవారి ఇంటిలో వదలిపెట్టేందుకు ఆటోలో మదనపల్లి ఆర్‌సిఒడ్డిపల్లికి వచ్చింది. తిరిగి విధులకు హాజరయ్యేందుకు అదే ఆటోలో తిరిగి ప్రయాణించే క్రమంలో ఆరోగ్యవరం తురకపల్లి వద్ద ట్రాక్టర్ ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో మహిళా కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు కావడంతో డ్రైవర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. రూరల్‌పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.ఎస్. నెంబర్ 111/2016

1) దండే ఆదిలకుమ్మ భర్త సుబ్రహ్మణ్యం, దేవసముద్రం గ్రామం, జి.అగ్రహారం పోస్ట్,పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
2) పప్పూరి శ్రీదేవి భర్త రాజా, ఏటిగడ్డ రాచపల్లె గ్రామం, పెద్ద బలిజపల్లె పోస్ట్,టి. సుండుపల్లె మండలం, అన్నమయ్య జిల్లా. ...వాదులు

వర్సస్

1) రెబ్బా లక్ష్మి దేవి భర్త లేట్ రామచంద్ర,
2) రెబ్బా అనిల్ కుమార్ తండ్రి లేట్ రామచంద్ర,
3) రెబ్బా యశ్వంత్ తండ్రి లేట్ రామచంద్ర, ముగ్గురి నివాసము ఇంటి నెంబర్ 2/143–ఈ, రాంనగర్, రాజంపేట టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా. ...7 నుండి 9వ ప్రతివాదులు

నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా, పై తెలిపిన వాదులు 7 నుండి 9 వ ప్రతివాదులైన మిమ్ములను పై దావా లో ప్రతి వాదులుగా చేర్చుటకు పిటిషన్ దాఖలు చేసి వున్నారు. సదరు కేసు 01.02.2023న పై కోర్టులో వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా గాని, పై కోర్టులో 01.02.2023 న ఉదయం 10.30 గంటలకు హాజరై జవాబు దాఖలు చేసుకోవలెను. అట్లు తప్పిన యెడల, మీ నుండి జవాబు లేదని భావించి, మీ పరోక్ష మందు కేసు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
ఎస్. కృష్ణ కుమార్, ఎస్. గిరీష్ కుమార్,
న్యాయవాదులు,
రాజంపేట.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జికోర్టు, రాజంపేట
O.S. No. 27/2022

షేక్ సద్దర్ ఆలీ Rep.by G.P.A. షేక్ కరీమున్. ...వాది

వర్సెస్

షేక్ ఫాతీమూన్, వగైరాలు. ...ప్రతివాదులు

3వ ప్రతివాదులకి సమను

షేక్ రఫీ S/o లేట్ రహమతుల్లా, ముస్లిం సాకిన్ గ్రామం, డోర్ నెం. 5–16, తోపువీధి, చిట్వేలి గ్రామం మరియు మం,, అన్నమయ్య జిల్లా.

పై నెంబరు దావాలోని వాది మీ పైన భాగపరిష్కారం మరియు శాశ్వత ఇంజంక్షన్ కోరుతూ పై దావాను పై కోర్టులో దాఖలు చేసి ఉన్నారు. మీ హజరు నిమిత్తం 30–01–2023 తేది వాయిదా ఉన్నది. కావున మీరు 30–01–2023 తేది ఉదయం 10–30 ని లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హజరై ఆక్షేపణలు ఉన్నా తెలుపు కోవలసినది. లేనంతట పై దావా మీ పరోక్షముగా తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
టి రఘునాథ్ రెడ్డి
అడ్వకేట్,
రాజంపేట.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 87 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
C. Reddy Prasad & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.6

To
6. K. Nagendra Babu, S/o K. Rama Narayana, Residing at D.No. 2-93, Vitalam Village & Post, Vayalpadu Mandal, Chittoor District, Now Annamayya District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 35 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
K. Saradha & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 1, 2 and 4

To
1. K. Sarada, W/o. K. Ramanarayana, Residing at D.No. 2-98A, Vitalam Harijana Wada, Vayalpadu Mandal, Chittoor District, Now Annamayya District.
2. M. Venkataramana, S/o M. Reddeppa, Working as Record Assistant, ZP High School (Urdu), Kalicherla, Chittoor District, Residing at D.No:- 3-37, Velagapalli, Vayalpadu Mandal, Chittoor District, Now Annamayya District.
4. K. Ramanarayana, S/o. K. Venkataramana, Residing at D.No .2-98A, Vitalam Harijana Wada, Vayalpadu Mandal, Chittoor District, Annamayya District.
Sir/ Madam,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 33 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
P. Prasanna & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 4 and 5

To
4. B. Rama Krishna , S/o. B. Ramappa, Working as V.R.O, Musthuru Revenue Village, Nimmanapalli Mandal, Chittoor District, Now Annamayya District.
5. M. Bhaskar, S/o. M. Raja, Residing at D.No. 4-7, Agraharam, Tharikondavari Palli, Nimmanapalli Mandal, Chittoor District, Now Annamayya District.
Sir's,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 34 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
T. Chaitanya & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 2

To
2. S. Kishore Kumar, S/o S. Rama Krishna, Residing at D.No. 11-113, Rangareddy Colony, Kothapalli Panchayath, Kothaindlu, Madanapally, Chitttor District Now Annamayya District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 37 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
B. Srinivasulu & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 4

To
4. B.Sankaraiah, S/o B.Peddavenkataraman, Working as Police Constable PC.No. 3915, Taluk Police Station, Madanapalli, Chittoor District, Now Annamayya District.
Sir/ Madam,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 84 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
G. Ambedkar & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.5

To
5. P. Gowri shankar Prasad, S/o. P. Thirumalappa, Working as Conductor, APSRTC, Madanapally-1 Depo, Chittoor District, Residing at D.No. 17-465-CE, Nehru Nagar, Vivekananda Street, Madanapalli, Chittoor District Now Annamayya District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 85 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
P. Radha & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.4

To
4. S. Altaf Sahib, S/o Late S. Bade Sahib, Working as School Assistant, ZP High School, Guramkonda, Chittoor District, Residing at D.No. 12/96, Brahamana Street, Valmikipuram, Vayalpadu, Chittoor District, Now Annamayya District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI